నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

శుక్రవారం 10 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 10, 2023

JANAGAON

పేజీలు : 8
PAGES




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## రేవంత్‌రెడ్డి ఓ బ్రోకర్.. జోకర్..

### బ్లాక్‌మెయిల్ చరిత్ర అతడిది..

- రేవంత్‌రెడ్డి కాదు.. రేటెంతరెడ్డి..
- డబ్బులకు సీట్లు అమ్ముకున్న వ్యక్తి
- ఉచిత విద్యుత్‌పై మాట్లాడడం హాస్యాస్పదం..
- ప్రజలు ఓటుతో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి
- బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- ఝాన్సీరెడ్డి పెద్ద మోసకారి… ఆమెకు గుణపాఠం తప్పదు
- బీఆర్ఎస్ నేత ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి

8లో

'ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్ పార్టీలో వందల కోట్లకు టికెట్లు అమ్ముకున్న బ్రోకర్.. బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేసే రేవంత్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ప్రజలకు మాయమాటలు చెబుతూ జోకర్‌లా వ్యవహరిస్తున్నడు.. వ్యవసాయానికి మూడు గంటలు కరెంట్ చాలన్న వ్యక్తి ఉచిత విద్యుత్‌పై మాట్లాడడం హాస్యాస్పదం..' అని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం పాలకుర్తిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎర్రబెల్లి మాట్లాడుతూ భూకబ్జాలకు పాల్పడే రేవంత్‌రెడ్డి తనపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ఓటుతో కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

*-పాలకుర్తి రూరల్, నవంబర్ 9*



స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు



స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించిన భారీ ర్యాలీలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి, చిత్రంలో మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే తాటికొండ

- స్టేషన్‌ఘన్‌పూర్‌లో నామినేషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి
- నియోజకవర్గ ప్రజలు, పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ
- హాజరైన రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జడ్పీ చైర్మన్ పాగాల
- విజయం ఖాయం.. మెజార్టీయే లక్ష్యమని నేతల వెల్లడి
- కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపు

8లో

# స్టేషన్ జనపురం..

### ఉప్పెనలా తరలివచ్చిన గులాబీ శ్రేణులు

ఉప్పెనలా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలతో స్టేషన్‌ఘన్‌పూర్ వీధులు కిక్కిరిసిపోయాయి. బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీతో పట్టణం హోరెత్తింది. ఎటు చూసినా గులాబీవనంలా కనిపించింది. 'జై తెలంగాణ.. జై కేసీఆర్' అంటూ నినాదాలు.. డప్పుచప్పుళ్లతో మార్మోగింది. బతుకమ్మలతో తరలివచ్చిన మహిళలు, కళాకారుల ఆటపాటలతో సందడిగా మారింది. రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్థానిక ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యతో కలిసి కడియం శ్రీహరి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ర్యాలీలో మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల్లో కడియం శ్రీహరి విజయం ఖాయమని, మెజార్టీయే లక్ష్యమని స్పష్టం చేశారు. మాయమాటలు చెబుతున్న కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

*-స్టేషన్‌ఘన్‌పూర్, నవంబర్ 9*




స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందిస్తున్న కడియం శ్రీహరి

## కలిసేందుకు వస్తే కాలితో తన్నిండు

- పాలకుర్తి సభలో కాంగ్రెస్ కార్యకర్తలపై రేవంత్‌రెడ్డి అహంకారం
- నోటికొచ్చినట్లు బూతులు తిట్టినవైనం
- టీ-పీసీసీ చీఫ్ బలుపుపై 'హస్తం' కార్యకర్తల్లో ఆగ్రహం

2లో



ముస్త్యాలలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు

- మహిళల ఆత్మగౌరవం పెంచిన సీఎం కేసీఆర్
- గ్రామాల అభివృద్ధి నా బాధ్యత
- జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- చేర్యాల మండలంలో విస్తృత ప్రచారం

6